17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 18 మే 2024 | పేజీలు 8



సంయమనంతో
## ఉండండి..

- భారీగా పోలీసు బలగాల మొహరింపు
- అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఆదేశాలతో తాడిపత్రిలో పోలీసుల కవాతు

08

## కొన ఊపిరితో ఉన్న శిశువుకు మెదడు శస్త్రచికిత్స

జ్వరం తర్వాత ఇన్ఫెక్షన్‌తో మెదడులో చీము
అత్యవసర శస్త్రచికిత్సతో తొలగించిన కిమ్స్ సవీరా వైద్యులు

04

## వేగవంతంగా విత్తన వేరుశనగ సేకరణను చేపట్టాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



04




ఈ హాస్పిటల్స్ మాటున మాయ

# అంతా మాయ..!!

కేవలం ఓపి వద్ద మాత్రమే నమోదు

ఇతర విభాగాలలో పనిచేయని ఈ హాస్పిటల్

రోగులకు తప్పని అవస్థలు

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఈ హాస్పిటల్స్ పేరుతో రోగులకు తీవ్ర అవస్థలు తప్పడం లేదు. ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ అధికారుల అలసత్వం కారణంగా రోగులకు ఓపికష్టాలు రోజురోజుకు తీవ్రస్థాయిలో నెలకొంటున్నాయి.

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

వరుస కథనాలు ప్రచురిస్తున్న కనీసం వాటి పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ అంశానికి సంబంధించి సూర్య దినపత్రిక రోజు రోగుల ఇబ్బందులు అవస్థలు కథనాలను ప్రచురిస్తున్న అధికార యంత్రాంగానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడంపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. రోజురోజుకు ఓపి కష్టాలు పెరిగిపోతున్న నిబంధనల మేరకు వసతుల కల్పనలో అధికారులు చేస్తున్న నిర్లక్ష్యం పెద్దగా కనిపిస్తోంది. దీనికి సంబంధించిన అధికారులు వచ్చిన నిధులను గోల్మాల్ చేశారంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ఒకసారి ఓపి తీసుకుంటే ఈ హాస్పిటల్స్ నమోదు తో వారి మొత్తం డేటా ఉండాలి

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ హాస్పిటల్స్ ను ప్రవేశపెట్టి వైద్యాన్ని రోగులకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ అంశాన్ని పరిచయం చేసింది. కానీ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అధికారులు దీనిని పూర్తిగా తుంగలోకి తొక్కారు.

04

- 18వతేదీ నుంచి రైతు భరోసా కేంద్రాల్లో రైతుల రిజిస్ట్రేషన్ మొదలు పెట్టాలి
- ముందస్తుగానే వేరుశనగ విత్తనాన్ని ఆర్బీకేలలో అందుబాటులో ఉంచాలి
- విత్తన పంపిణీ మానిటరింగ్ కోసం కలెక్టరేట్ లో సీడ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు
- అర్హులైన ప్రతి రైతుకు విత్తనాన్ని అందించేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

24 నుంచి వేరుశనగ విత్తన పంపిణీకి

# సర్వం సిద్ధం

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:
ఈనెల 24వతేదీ నుంచి వేరుశనగ విత్తన పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సర్వం సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో వేరుశనగ విత్తన పంపిణీ - 2024పై ఏడిఏలు, ఏఓలు, బ్యాంకర్లు, తదితర వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 24వతేదీ నుంచి వేరుశనగ విత్తన పంపిణీ శాంతి యుతంగా జరగాలన్నారు. ఈనెల 18వ తేదీ నుంచి జిల్లాలోని అన్ని రైతు భరోసా

07






రైతులకు సకాలంలో

# విత్తన వేరుశనగ అందేలా చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

పామిడి మండలం ఎద్దులపల్లి రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

అనంతపురం, మేజర్ న్యూస్ : రైతులకు సకాలంలో విత్తన వేరుశనగ అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్అధికారులను ఆదేశించారు. శుక్రవారం పామిడి మండలం ఎద్దులపల్లి గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

మిగతా 03



చెప్పుకుంటే

# సిగ్గు చేటు..

క్యాజువాలిటీలో నాసిరకం పనులు

నర్సుల కోసం ఏర్పాటుచేసిన గది దుస్థితి ఇది

పట్టించుకోని ఉన్నతాధికారులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వసతుల లేమి కారణంగా ఆసుపత్రికి వచ్చే రోగులతో పాటు అక్కడ విధులు నిర్వహించే నర్సులు సైతం తీవ్ర అవస్థలు పడుతున్న వైనం బహిర్గతం అవుతోంది. గత పది రోజుల క్రితం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని క్యాజువాలిటీలో

మిగతా 2లో

తాడిపత్రిలో హింస్మాతక ఘటనలకు

# పోలీసుల వైఫల్యమే కారణం

ఎన్డీఏ కూటమి చేతుల్లో కీలుబొమ్మ ఎన్నికల కమిషన్

- ఈసీ అర్థాంతర బదిలీలు చేసిన ప్రాంతాల్లోనే అత్యధిక ఘర్షణలు
- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటిపై విధ్వంసం చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి
- తాడిపత్రి ఘర్షణలపై లోతుగా విచారణ జరిపించాలి




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : తాడిపత్రిలో ఎన్నికల అనంతరం వైసీపీ, టిడిపి నాయకులు, కార్యకర్తల మధ్య జరిగిన హింసాత్మక ఘటనలకు పోలీసుల వైఫల్యమే కారణమని వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, అనంతపురము, ఉరవకొండ, శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థులు అనంత వెంకటరామిరెడ్డి, వై.విశ్వేశ్వరరెడ్డి, వీరాంజినేయులు ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక వైఎస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పైలా నరసింహయ్య మాట్లాడుతూ తాడిపత్రిలో ఎన్నికల సందర్భంగా

02

## ఏపీటీఎఫ్ 1938 నూతన కార్యవర్గం ఎన్నిక..

### జిల్లా అధ్యక్షులుగా రమానాయక్




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అందర్నీ సమన్వయం చేసుకొని పని చేస్తానని ఏపీటీఎఫ్ 1938 నూతన జిల్లా అధ్యక్షులు రామా నాయక్ పేర్కొన్నారు. స్థానిక ఉపాధ్యాయ భవనం లో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ సర్క్యులర్ మేరకు అనంతపురం జిల్లా నూతన కౌన్సిల్ సమావేశం నిబంధనల మేరకు అధికారుల అనుమతితో జిల్లాఅధ్యక్షుడు జి. రవీంద్ర అధ్యక్షతన , ఎన్నికల పరిశీలకుడిగా ఏ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కౌన్సిల్ సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా పి .వి. ప్రసాద్, జిల్లా అధ్యక్షులుగా రామా నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆర్.శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యక్షులుగా ఎస్ రామాంజనేయులు, అసోసియేట్ ప్రెసిడెంట్ గా సి. పోతులయ్య, అదనపు కార్యదర్శిగా డి.ఆంజనేయులు నాయక్ జిల్లా సబ్ కమిటీ సభ్యులుగా వజీర్ భాష, సాయినాథ్ రెడ్డి, బహేశ్వర, రామకృష్ణ, రమేష్ రెడ్డి, మద్దిలేటప్ప, అశోక్ నాయక్, నాగార్జున, నారాయణ రెడ్డి నరసింహులు ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా కౌన్సిలర్లు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఫెడరేషన్ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసుల వైఫల్యమే కారణం

▸▸ మొదటి పేజీ తరువాయి

పోలీసులు ముందస్తు జాగ్రత చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి హింస్మాతక ఘటనలు జరిగేవి కాదన్నారు. ఎన్నికల అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, టిడిపి నేత జెసి ప్రభాకర్‌రెడ్డి ఇళ్ల వద్ద పోలీసు అధికారులు తగిన సిబ్బంది పెట్టి ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలను నిలువరించి ఉంటే ఘర్షణలు జరిగేవి కాదన్నారు. యాడికి మండల వైసీపీ కన్వీనర్ బొంబయి రమేష్ నాయుడు గొడవ జరిగిన రోజు పోలీసు కస్టడీలో ఉన్నాడని,అయినప్పటికి అతనిపై కూడా కేసు పెట్టి కడప జైలుకు తరలించడం దారుణమన్నారు. ఈ ఘర్షణల్లో అమాయకులను పోలీసులు అరెస్టులు చేసి కేసులు పెట్టడం దారుణమని, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గంలో 274 పోలింగ్ కేంద్రాలు ఉంటే, అందులో 136 సమస్యత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించినప్పటికి, అక్కడ పోలీసు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం తోనే పెద్ద ఎత్తున అల్లర్లు జరిగాయని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో జిల్లా, డిఐజి, ఎస్పీలను ఎన్నికల కమిషన్ బదిలీ చేసిందని, కొత్తగా వచ్చిన ఎస్పీ ఆధ్వర్యంలోనే తాడిపత్రిలో ఎన్నికలను పర్యవేక్షించారన్నారు. అయినప్పటికి ఆ ఎస్పీ వాహనంపై దాడులు జరిగాయని, ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడంలో వైఫల్యం చెందారన్నారు. ఎన్నికల రోజు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎక్కడ పోలింగ్ బూత్‌కు వెళ్లితే అక్కడడికి జెసి ప్రభాకర్‌రెడ్డి, అతని అనుచరులు చేరుకుని రెచ్చగొట్టారన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ట్రాక్టర్లతో రాళ్లు తీసుకువచ్చి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటిపై దాడులు చేశారని ధ్వజమెత్తారు. పోలీసులు పోలీసులు కూడా పెద్దారెడ్డి ఇంటిపై తలుపులు పగలగొట్టి కంప్యూటర్ హార్డ్ డిస్క్ లను తీసుకువెళ్లి విధ్వంసం చేశారని విమర్శించారు. ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్న ప్రజా ఆదరణను ఓర్వలేకనే ఎన్నికలు దగ్గరకు వచ్చిన సమయంలో ఎన్డీఏ కూటమి నేతలు చంద్రబాబు, పురందేశ్వరి లు ఎవరు చెబితే వారిని జిల్లా కలెక్టర్, ఎస్పీలుగా ఎన్నికల కమిషన్ నియమించిందన్నారు. ఈ ప్రాంతాలపై ఎలాంటి అవగాహన వారిని ఎన్నికల విధులకు రావడంతోనే ఘర్షణలు చోటుచేసుకున్నాయని అన్నారు. ఎన్నికలకు కమిషన్, పోలీసులే ఈ ఘర్షణలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఉరవకొండ మండలంలో కూడా పయ్యావుల కేశవ్ సొంత గ్రామంలో హత్య కేసుల్లో నిందితులను ఎన్నికల ఏజెంట్లుగా కూర్చోబెటారని తెలిపారు. ఎన్నికల్లో భయాందోళనలు సృష్టించి ఈసీ, పోలీసుల సహకారంతో ఇండియా కూటమి గెలవాలని ప్రయత్నించిందని ఆయన విమర్శించారు. తాడిపత్రిలో జరిగిన అల్లర్లపై లోతుగా విచారం జరిపించాలని డిమాండ్ చేశారు. సింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు మాట్లాడుతూ గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అన్నిటిని అమలు చేయడంతో ప్రజల నుంచి వైఎస్‌ఆర్సిపికి విశేష ఆదరణ లభిస్తుందన్నారు. ఎన్నికల్లో గెలవలేకనే ఇండియా కూటమి దాడులు, అల్లర్లు సృష్టించి ఓటర్లను భయపెట్టి ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నించందని విమర్శించారు. తాడిపత్రిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటిపై దాడి చేసిన టిడిపి నాయకులు, కార్యకర్తలపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మంగమ్మ, వైఎస్‌ఆర్సిపి రాష్ట్ర నాయకులు రాగే పరశురాం, వీరాంజనేయులు, మేయర్ వసీం, అనంతపురం రూరల్ మండలం వైసీపీ కన్వీనర్ ధనుంజయ యాదవ్, డిప్యూటీ మేయర్ వాసంతి, తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ విద్యను బలోపేతం చేస్తాం...

### జిల్లా విద్యాశాఖ అధికారిని వరలక్ష్మి

### సిబిఎస్ఈ బోధన పై టీచర్లకు శిక్షణ

అనంతపురం విద్య మేజర్ న్యూస్



నగర శివారు రాప్తాడు మోడల్ స్కూల్లో శుక్రవారం ఎంపిక చేసిన 115 మంది టీచర్లకు సీబీఎస్ఈ బోధనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఇఓ బి.వరలక్ష్మి హాజరై మాట్లాడుతూ.... అనంతపురం జిల్లాలో ఎంపిక చేసిన మోడల్ స్కూల్స్, కేజీబీవీ స్కూల్స్, ఒక గవర్నమెంట్ హైస్కూల్, రెసిడెన్షియల్ స్కూల్స్ లో సిబిఎస్ఈ అమలవుతుందన్నారు. సీబీఎస్ఈ విద్యను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. అందరూ భాగంగా సిబిఎస్ఈ అమలవుతున్న స్కూల్స్ టీచర్లకు రెండు విడతల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. అందులో భాగంగా ఈనెల 17, 18 తేదీల్లో మ్యాథ్స్ ఫిజికల్ సైన్స్ టీచర్లకు, 21, 22 తేదీల్లో సోషియల్, ఇంగ్లీష్ సబ్జెక్టు టీచర్లకు శిక్షణ ఇస్తున్నామన్నారు.లెసన్ ప్లాన్ మ్యాడిల్స్ ను ఇదివరకే అందజేశామన్నారు. ఈ శిక్షణలో శిక్షకులు చెబుతున్న ప్రతి అంశాన్ని శ్రద్ధగా విని డైరీలో రాసుకొని మీ పాఠశాలలో విద్యార్థులకు అర్థమయ్యే పద్ధతిలో సిబిఎస్ఈ బోధన చేయాలన్నారు. రాష్ట్ర పరిశీలకులు నాగ మాధవి మాట్లాడుతూ... శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. శిక్షణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చాలా బాగా ఉన్నాయన్నారు. కోర్స్ డైరెక్టర్ గా అనంతపురం డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి డివైఈఓ శ్రీదేవి, ఏఎంఓ చంద్రశేఖర్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మజ దేవి, తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి ఖరీఫ్ రాయితీ వేరుశనగ రిజిస్ట్రేషన్ ప్రారంభం

### మండల వ్యవసాయ అధికారి విజయకుమార్..

**కూడేరు, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు శనివారం నుండి కూడేరు మండల పరిధిలోని 12 రైతు భరోసా కేంద్రాల్లో ఖరీఫ్ రాయితీ వేరుశనగ రిజిస్ట్రేషన్ ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ తెలిపారు. అర్ధ ఎకరా వరకు 30 కిలోల బ్యాగ్, ఒక ఎకరాకు 30 కిలోల చొప్పున రెండు బ్యాగులు, ఎకరాకు పైగా ఉంటే 90 కిలోల బ్యాగ్ అందజేయడం జరుగుతుందన్నారు. 30 కిలోల ఒక బ్యాగు కు రూ. 1710, రెండు బ్యాగులకు 3420, మూడు బ్యాగులకు రూ. 5130 సబ్సిడీ పోను చెల్లించాల్సి ఉంటుందన్నారు. కావున రైతులు తమ గ్రామ ఆర్బికే సిబ్బందితో తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏవో విజయ్ కుమార్ సూచించారు.

## చెప్పుకుంటే సిగ్గు చేటు..

▸▸ మొదటి పేజీ తరువాయి



ఉన్న మహిళా నర్సుల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక గది డోర్ పరిస్థితి ఇది. క్యాజువాలిటీలో ప్రతిరోజు పదుల సంఖ్యలో నర్సులు విధులు నిర్వహిస్తున్నారు. వారు డ్రెస్ మార్చుకునేందుకు కనీసం గది ఉన్న దానికి సంబంధించిన డోర్ విరిగిపోయి పది రోజుల నుంచి ఇదే పరిస్థితి నెలకొంది. దీనికి సంబంధించి ఉన్నతాధికారులకు నివేదించిన వారు పట్టించుకోకపోవడంతో ఇలా..... డోర్ కు డోర్ మేట్ ను వేసి దయనీయ పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారు. చెప్పుకుంటే సిగ్గుపోతుంది అన్న తీరుగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వ్యవహారం నడుస్తోంది. ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో సిబ్బందికి వసతుల కల్పనలో ముందుండాల్సిన వారు తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ సిబ్బందిని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఉన్నతాధికారుల అలసత్వం సిబ్బందికి నవ్వుల పాలు చేస్తుంది. ఆకతాయిలు ఏదైనా సంఘటన చోటు చేసుకుంటే ఏమి పరిస్థితి తమది అంటూ నిత్యం భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవం



అనంతపురం, మేజర్ న్యూస్: పామిడి. పట్టణంలోని 44వ జాతీయ రహదారి పక్కన గల వీరభ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లో వీరభ్రహ్మేంద్రస్వామి ఉత్సవ విగ్రహాన్ని కొలువుదీర్చి పట్టణ పురవీధుల గుండా మంగళవాయిద్యాలతో ఘనంగా ఊరేగించారు. గ్రామోత్సవంలో భక్తులకు ప్రసాదం పంచిపెట్టారు.

## నేటి నుంచి వేరుశనగ నమోదు కార్యక్రమం



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** శుక్రవారం సహాయ వ్యవసాయ సంచాలకులు అనంతపురము ఎమ్. రవి గార్లదిన్నె మండలం లోని నిల్వ చేసిన వేరుశనగను పరిశీలించి నాణ్యమైన వేరుశనగ విత్తనాన్ని రైతులకు పంపిణి చేయాలని మండల వ్యవసాయ అధికారికి మరియు రైతు భరోసా కేంద్ర సిబ్బందికి తెలియజేసారు.

గార్లదిన్నె మండలం లో ఖరీఫ్ 2024 వేరుశనగ పంట సాధారణ సాగు విస్తీర్ణం 5263 ఎకరాలు, కాగా గత సంవత్సరం ఖరీఫ్ 2023 వేరుశనగ పంట సాగు విస్తీర్ణం 2715 ఎకరాల సాగు ఆధారితంగా గార్లదిన్నె మండలానికి వేరుశెనగ విత్తనాల పంపిణీ చేపట్టడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2024 మండల కేటాయింపు కేజీ -6 వెరైటీ 1400 క్వింటాళ్లు పూర్తి ధర -9500 రూ. 95 /- కేజీ ధర, సబ్సిడీ - 3800,రూ. 38 /- కేజి ధర, -40 % సబ్సిడీ , రైతులు కట్టవలసింది రైతుల వాటా - 5700 రూ 57/- కేజీ ధర ఒక్కో రైతుకు 1 ఎకరానికి పైన గరిష్టంగా 3 బస్తాలు,90 కిలోలు, ఇవ్వబడునుఒక్కో బ్యాగ్ ఫుల్ కాస్ట్ 2850/- సబ్సిడీ - 1140/- ఫార్మర్ షేర్ : 1710/- నేటి నుండి రైతు భరోసా కేంద్ర సిబ్బందిల ఆధ్వర్యంలో వేరుశనగ విత్తనం నమోదు చేయించుకొని మరియు నగదు చెల్లించవలసినదిగా తెలియజేస్తున్నాము.తదుపరి అదేశల మేరకు విత్తన పంపిణీ చేస్తాము అని తెలియజేస్తున్నాము.

కావున రైతులు తీసుకోని రావాల్సినవి పట్టాధార్ పాస్ బుక్ ఆధార్ కార్డు ,ఫోన్ నెంబర్,నగదు,రైతు భరోసా కేంద్రంను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో స్రవంతి , బిహెచ్ఎలు గుల్బరేష, రాధాకృష్ణ మరియు సుధాకర్ రెడ్డి ఇతర రైతులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో

# విత్తన వేరుశనగ అందేలా చర్యలు



▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విత్తన వేరుశనగ పంపిణీ కోసం అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈనెల 18వ తేదీ నుంచి రైతుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను చేపట్టాలన్నారు. గ్రామాల్లోని భరోసా కేంద్రాల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు తెలియజేయాలన్నారు. ఎద్దులపల్లి రైతు భరోసా కేంద్రంలో వంద క్వింటాళ్ల విత్తన వేరుశనగను నిల్వ ఉంచడం జరిగిందన్నారు. జిల్లా అంతటా కూడా అవసరమైన విత్తన వేరుశనగను సిద్ధం చేయాలన్నారు. విత్తనాల పంపిణీ కోసం అవసరమైన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విత్తనాలు ఎలా సాగు చేస్తారు, ఏ పంటను సాగు చేస్తారు తదితర వివరాలను రైతులతో జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని పవన్ కుమార్ అనే రైతుకు చెందిన వేరుశనగ పంట సాగు చేసిన పొలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ రైతులు నూతన పంటలను సాగు చేయాలంటే అవగాహన ఉండదని, వారికి అవసరమైన సహకారం అందించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు అన్ని విధాలా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఏపీ సీడ్స్ డిఎం సుబ్బయ్య, వ్యవసాయ అధికారి రాకేష్, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





## మొదలైన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం వైశాఖ శుద్ధ నవమి, శుక్రవారం బెలుగుప్ప గ్రామం నందు వెలసిన శ్రీ విరూపాక్షేశ్వర స్వామి ఆశ్రమ నందు స్వామివారి ఆరాధన మహోత్సవము శుక్రవారం ఘనంగా మొదలయ్యాయి. శుక్రవారం ఉదయం 6 గంటల నుండి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారికి అభిషేకం (ఆరాధన) పూజ పూలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం మంగళహారతి నిర్వహించడమైనది. రాత్రి 7 గంటల నుండి భజన కార్యక్రమం ఉంటుందని పీఠాధిపతులు ఈశ్వర్ రెడ్డి తెలిపారు. నారాయణ సేవలో భాగంగా 8:00 గంటల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. శనివారం కార్యక్రమాలు (రథోత్సవం) ఉదయం 8 గంటలకు గణపతి పూజ స్వస్తి పుణ్యాహవాచనం, దేవనాంది పూజ, పంచగవ్య, ఆరాధన, రక్షాబంధనం, ఆచార్యాది, ఋత్వక్వరణం, నవగ్రహపూజ, ప్రధానకలశ స్థాపన నూతనంగా చేయించిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి, గోవిందమ్మ అమ్మవారి, విగ్రహాలకు పంచగవ్య అభిషేకం, పంచామృత అభిషేకం, ఏకవార రుద్రాభిషేకం, నేత్రోన్మిలనం, పూజా కార్యక్రమం నిర్వహించబడును. 10:30 నుండి రథం దగ్గర నూతన రథాంగా ప్రకరణ, హోమము, రథబలి, పూర్ణహుతి జరుగును. 12 గంటల నుండి నారాయణ సేవ (అన్నదాన )కార్యక్రమం నిర్వహించబడును. మధ్యాహ్నం 3:02 నిమిషాలకు శుభ ఏకాదశి గడియలు నందు రథం పురవీధుల నుండి ఊరేగింపు నిర్వహించబడును. కావున భక్తాదులు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావలయునని పీఠాధిపతులు శ్రీ ఈశ్వర రెడ్డి స్వామి తెలిపారు.

## తెలుగుదేశం నేతల నుండి జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు దేరంగుల ఉదయ్ కిరణ్‌కు ప్రాణహాని

పత్రిక ప్రకటన విడుదల

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం నేతలు నుండి జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు దేరంగుల ఉదయ్ కిరణ్‌కు ప్రాణహాని ఉందని పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా దేరంగుల ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ నాకు మరియు నా కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, వెంటనే నాకు పర్సనల్ సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని, ఎన్నికల కమిషన్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారన్నారు. వివరాలకు వెళితే... తెలుగుదేశం అభ్యర్థి గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ గుంతకల్లు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో ఉండగా, ఎన్నికల కోడ్ ఉల్లంఘించి, గుంతకల్లు శాసనసభ్యులు వై వెంకట రామిరెడ్డి, ఎమ్మెల్యే బామ్మర్ది శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డిని ఏమైనా చేస్తాం, మిమ్మల్ని ఎవరు కాపాడలేరు అంటూ దూషించి బెదిరింపులకు పాల్పడ్డాడన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించి, చట్ట వ్యతిరేకంగా బెదిరింపులు చేసినందుకు, తక్షణం ఎన్నికల కమిషన్ వారికి ఫిర్యాదు చేశానని, 30,04,2024 తేదీన నా ఫిర్యాదు పై విచారణ చేపట్టాలని అనంతపూర్ జిల్లా కలెక్టర్ వారికి ఎన్నికల కమిషన్ వారు ఆదేశాలు ఇచ్చారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం అభ్యర్థి వాళ్లు మా పైనే ఫిర్యాదు చేస్తారా, ఉదయ్ కిరణ్ అంతు చూస్తాం, మట్టి లో కలిపేస్తాం కచ్చితంగా చంపేస్తాం అంటూ



బయట ప్రచారం చేస్తున్నారన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు కూడా తిరుగుతు ఉన్నారని, నా కార్యకర్తలు, అభిమానులు దగ్గర బెదిరింపులు కి పాల్పడుతున్నారు. ముఖ్యంగా వైఎస్ఆర్సిపి పార్టీ గెలుపుకు ప్రచారం చేసినందుకు, నాపై కక్షగట్టి నేను చేసిన పనులని, జీర్ణించుకోలేకపోతున్నారు. ఇప్పటికే గుంతకల్లు, వివిధ నియోజక వర్గాలలో, తాడిపత్రిలో వైసిపి నాయకులు పైన తెలుగుదేశం నాయకులు దాడులకు పాల్పడుతున్నారని, గతంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వంలో ఉన్నప్పుడు నా ఇంటి పైన దాడికి పాల్పడ్డారని, ఫోన్లో బెదిరించారు. గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కూడా కేసు నమోదు అయింది, 2016 నా కుమార్తెను కిడ్నాప్ చేయాలని చూశారు. ఈ కేసు కూడా కసాపురం పోలీస్ స్టేషన్ నందు నమోదు చేశారు. అనేక రకాలుగా ఇబ్బందులు గురి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఫిర్యాదు చేశానని, ప్రత్యేక అధికారుల వచ్చి దర్యాప్తు కూడా చేశారన్నారు. సెక్యూరిటీ కల్పిస్తామని చెప్పి వెళ్లారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం పట్టించుకోలేదు. వైఎస్ఆర్సిపి పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక నా జోలికి ఎవరు రాలేదు, మళ్ల ఇప్పుడు ఈ ఎన్నికల్లో హతమార్చాలని, టిడిపి నేతలు కుట్రలు పండుతున్నారు. కాబట్టి ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని నాకు నా కుటుంబ సభ్యులకు ప్రాణ రక్షణ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ఎన్నికల అధికారికి, ప్రభుత్వానికి కోరుతున్నామన్నారు.



## డ్రాయింగ్ పై విద్యార్థులకు అవగాహన

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు సంస్థ కార్యదర్శి రమ ఆధ్వర్యంలో శనివారం మూడవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగ పై వెంకటేశు, డ్రాయింగ్ పై హర్ష అనిల్ ,స్టోరీ టెల్లింగ్ మహేష్ ,మధులు అవగాహన కల్పించారు.

ఆర్కియాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ రజిత మాట్లాడుతూ విద్యార్థులకు మంచి నీతి కథలు, ఫండమెంటల్స్ ఆఫ్ ఎడ్యుకేషన్ గురించి సందేశాత్మక ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కావేరి, ఉజ్జినేస్వరి, ముత్యాలమ్మ, గంగాధర్ పాల్గొన్నారు.

## కళాకారుడు బండారు నగేష్ మృతికి సంతాపం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

జిల్లా సాంఘిక సంక్షేమ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు, కళాకారుడు బండారు నగేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరమని అనంతపురం, సత్య సాయి జిల్లాల సాంఘిక సంక్షేమ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రవి తిప్పయ్య, గౌరవ అధ్యక్షులు రవీంద్ర, కార్యదర్శి టి సి ముత్యాలప్ప, కోశాధికారి వై శేఖర్, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, కోశాధికారి శేఖర్, ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ, శంకర్ నాయక్, మోహన్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండారు నగేష్ ఉద్యోగ విధి నిర్వహణలో సమర్థవంతంగా పనిచేసి ఉన్నతాధికారుల నుంచి ఎన్నో మెప్పులు పొందారని తెలిపారు. ఉద్యోగ సంఘం నాయకుడుగా కూడా ఎంతోమంది ఉద్యోగుల సమస్యలపై ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారన్నారు. బండారు నగేష్ కళాకారుడిగా కూడా మంచి గుర్తింపు పొందారని, ఎన్నో నాటకాలలో ఉత్తమ అవార్డులు పొందారని కొనియాడారు. ఆయన మృతి బాధాకరమని, తీరని లోటని తెలిపారు. బండారు నగేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల జడ్జ్స్ శిక్షణ శిబిరం ప్రారంభం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

అనంతపురం నగరములో రాష్ట్ర స్థాయి యోగసన పోటీలకు జడ్జిస్ శిక్షణ శిబిరము శుక్రవారం నగరంలోని వేమన టెలిఫోన్ భవన్లో రాష్ట్ర యోగసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్త్యమంలో ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ శ్రీ సాయి కృష్ణ , ప్రముఖ ఛార్టర్డ్ అకౌంటెంట్. డి హరిచంద్ర రామ, రాష్ట్ర అధ్యక్షులు ఏ .రాధికా, అనంతపూర్ యోగసన స్పోర్ట్స్ చీఫ్ పాట్రన్ రవి కాంత్ రమణ ,అధ్యక్షులు ఎం.రాజాశేఖర రెడ్డి , కార్యదర్శి ఇ న్ మారుతి ప్రసాద్,న్. దివాకర్ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు రమణ, బాల సుబ్రమణ్యం,అనిల్ కుమార్,శ్రీధర్ రెడ్డి,సుమన,నిర్మల శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర నలుమూల నుండి అధిక మంది జడ్జి ట్రైనింగ్ కార్యక్రమములో పాల్గొన్నారు. యోగసన భారత్ అనే జాతీయ స్థాయి సంస్థ నిర్దేశం ప్రకారం కోడ్ అఫ్ రూల్స్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.



## గ్రామ సచివాలయమును ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో సుబ్బరాజు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని తగ్గుపర్తి, గ్రామంలో శుక్రవారం గ్రామ సచివాలయాలను ఎంపీడీవో సుబ్బరాజు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం హాజరు పట్టికను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రామ సచివాలయాలు మరియు వార్డ్ సచివాలయ శాఖ వారికి సంబంధించిన కార్యక్రమాలపై సచివాలయ సిబ్బందితో ఎంపీడీవో సుబ్బరాజు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బరాజు, పంచాయతీ కార్యదర్శి శంకర్, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# క్రమం తప్పకుండా బిపిని పరీక్షించుకోవాలి

## డిఎంహెచ్ఓ డా.ఈబి దేవి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా శుక్రవారం డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి దేవి నగరంలోని డిఎంహెచ్ఓ కార్యాలయం వద్ద ర్యాలీని జెండా వూపి ప్రారంబించారు. ఈ సందర్బంగా డిఎంహెచ్ఓ డా.ఈబి దేవి మాట్లాడుతూ అధిక రక్తపోటు లేదా హై బీపీను సైలెంట్ కిల్లర్ అని పిలుస్తారని, ఎందుకంటే ఇది వచ్చిన సంగతి కూడా వ్యక్తులు కనిపెట్టలేకపోవచ్చన్నారు. నిజానికి హైబీపీ కొన్ని లక్షణాలను చూపిస్తుందని, ఆ లక్షణాలపై అవగాహన లేక హైబీపీ బాగా ముదిరిపోయాకే దాన్ని గుర్తిస్తారన్నారు. హైబీపీ ఉంటే గుండె ఆరోగ్యం, స్ట్రోక్, మూత్రపిండాల వైఫల్యం వంటి వాటిని ప్రభావితం చేస్తుందని, మీ రక్త నాళాలలో పీడనం చాలా ఎక్కువగా ఉన్నప్పుడు (140/90 లేదా అంతకంటే ఎక్కువ) అధిక రక్తపోటు కింద లెక్కేస్తారని, ప్రతి ఒక్కరూ మీ రక్తపోటును క్రమం తప్పకుండా పర్యవేక్షించడం మీ జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారం, ఆల్కహాల్, పొగాకు మానేయడం, ఒత్తిడి లేకుండా జీవించడం వంటి వాటి అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చన్నారు. అధిక రక్తపోటుపై అవగాహన కల్పించేందుకే ప్రతి ఏడాది మే 17న వరల్డ్ హైపర్ టెన్షన్ డే' నిర్వహించుకుంటారన్నారు. ఈ కార్యక్రమములో ప్రోగ్రాం అధికారులు డా.సుజాత, డా.అనుపమ జేమ్స్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డా.మహీంద్రా, గిరిజా మనోహర్, పరిపాలనాధికారి, డియంఓ ఓబులు, డెమో ఉమాపతి, త్యాగరాజ్, గంగాధర్, యస్ఓ మహమ్మద్ రఫీ, విజయ భాస్కర్ రెడ్డి, మరియు శ్రీనివాసులు ఆఫీస్ సూపరింటెండెంట్ అధికారులు, ఎన్.హెచ్.ఎం కార్యక్రమ సిబ్బంది. కిషోర్ ఫణి, ఎన్.సి.డి సిబ్బంది జి. అంజినేయులు, ఫ్లోరోసిస్, ప్రేమ్ శ్రీరాములు, మౌనిక, శశికళ మరియు ఆశాలు, ఎ.ఎన్.ఎంలు, వైద్యాధికారులు పాల్గొన్నారు.



# వేగవంతంగా విత్తన వేరుశనగ సేకరణను చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**

విత్తన వేరుశనగ సేకరణను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సింగనమల మండలంలోని లోలూరు గ్రామం వద్దనున్న సాయి సీడ్స్ ఎంటర్ప్రైజెస్ గోడౌన్ లో విత్తన వేరుశనగ ప్రొక్యూర్మెంట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 8 విత్తన వేరుశనగ ప్రొక్యూర్మెంట్ కేంద్రాలు ఉండగా, బెలుగుప్ప, సింగనమల, గుత్తి మండలాల్లో ఒకటి చొప్పున, మిగిలినవి అనంతపురం టౌన్ లో ఉండగా, ఆయా కేంద్రాల్లో విత్తన వేరుశనగ సేకరణను వేగంగా చేయాలన్నారు. కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా విత్తన సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతగా విత్తనాలను సేకరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎన్ని రకాల విత్తనాలు ఉన్నాయి, ఏ ఏ రకాల విత్తనాలను పంపిణీ చేయన్నారు, వేరుశనగ విత్తనాలను ఎన్ని ఎకరాలలో సాగు చేయనున్నారు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఏపీ సీడ్స్ డిఎం సుబ్బయ్య, వ్యవసాయ అధికారి రాకేష్, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కొన ఊపిరితో ఉన్న శిశువుకు మెదడు శస్త్రచికిత్స

### జ్వరం తర్వాత ఇన్ఫెక్షన్‌తో మెదడులో చీము

### అత్యవసర శస్త్రచికిత్సతో తొలగించిన కిమ్స్ సవీరా వైద్యులు

### సమయానికి చికిత్స చేయడంతో తప్పిన ప్రాణాపాయం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

దాదాపు కొన ఊపిరితో ఉన్న ఓ చిన్నారికి అనంతపురం లోని కిమ్స్ సవీరా ఆస్పత్రి వైద్యులు అత్యవసరంగా మెదడు శస్త్రచికిత్స చేసి, ప్రాణాలు నిలబెట్టారు. మామూలు జ్వరం నుంచి ఏకంగా మెదడులోకి ఇన్ఫెక్షన్ చేరడంతో సమస్య ఇంత వరకు వచ్చింది. ఈ కేసుకు సంబంధించిన విషయాలను, అందించిన చికిత్స వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ పీడియాట్రీషియన్ డాక్టర్ ఎ. మహేష్ తెలిపారు.

"అనంతపురం నగరానికి చెందిన ఏడు నెలల పాపకు జ్వరం రావడంతో తొలుత దగ్గర్లోని ఆర్ఎంపీలకు చూపించారు. మందులు వాడినా తగ్గకపోవడంతో తర్వాత ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ కొంతవరకు తగ్గింది గానీ, ఆ తర్వాత మళ్లీ పరిస్థితి బాగోకపోవడంతో స్థానిక ఆస్పత్రికి వెళ్లి వైద్యం చేయించారు, కానీ ఎంతకీ తగ్గకపోవడంతో కిమ్స్ సవీరా ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఇక్కడకు తీసుకొచ్చేసరికే పాప కొన ఊపిరితో ఉంది. వెంటనే ఆమెను వెంటిలేటర్ మీద పెట్టి, మెదడులో ఏదో సమస్య ఉందన్న అనుమానంతో ముందుగా ఎంఆర్ఐ పరీక్ష చేశాం. మా అనుమానం నిజమైంది. పాపకు మెదడులో ఇన్ఫెక్షన్



కారణంగా విపరీతంగా చీము చేరిపోయింది. వెంటనే ఈ విషయాన్ని న్యూరో సర్జరీ బృందానికి తెలియజేశాం. వాళ్లు వచ్చి, అవసరమైన ఇతర పరీక్షలు చేసుకుని వెంటనే శస్త్రచికిత్సకు సిద్ధమయ్యారు. పాపకు క్రేనియాటమీ విత్ ఆబ్సెస్ డ్రైనేజ్ అనే శస్త్రచికిత్స చేశారు. ఇందుకోసం జుట్టు తొలగించి, పైన చర్మం కత్తిరించి, ఎముకను తీసి అప్పుడు లోపల ఉన్న చీము మొత్తాన్ని శుభ్రం చేశారు.

శస్త్రచికిత్స అయిన తర్వాత దాదాపు నాలుగు వారాల పాటు పాపను ఆస్పత్రిలోనే ఉంచి కంటికి రెప్పలా కాపాడుకున్నాం. అన్ని రకాలుగా పాప బాగుండటంతో ఇటీవలే డిశ్చార్జి చేశాం. అసలు మొదట్లో జ్వరం రాక ముందు కంటే కూడా ఇప్పుడు పాప ఇంకా చురుగ్గా ఉందని పాప తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

చిన్న పిల్లలకు జ్వరం లాంటివి వచ్చినప్పుడు సరైన పిల్లల వైద్య నిపుణులకు చూపించాలి. జ్వరం తగ్గిన తర్వాత కూడా పిల్లలు ఒకవేళ నీరసంగా ఉంటూ, అదేపనిగా నిద్రపోతుంటే తప్పనిసరిగా తల్లిదండ్రులు అప్రమత్తం కావాలి. ఒక్కోసారి ఇన్ఫెక్షన్ మెదడుకు, శరీరం మొత్తానికి కూడా వ్యాపించే ప్రమాదం ఉంటుంది. ఏ వయసులో ఉండే పిల్లలు ఆ వయసుకు తగ్గట్లు చురుగ్గా ఉండకపోతే ఏదో సమస్య ఉందని గుర్తించి, తగిన వైద్యులను సంప్రదించాలి" అని డాక్టర్ ఎ.మహేష్ వివరించారు.

# అంతా మాయ..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఒకసారి ఓపి తీసుకున్నవారు వారి నమోదు వ్యవహారంతో వారికి అందిన వైద్యం ఇతర వసతులు మొత్తం అందులోనే నమోదు చేయబడతాయి. వారికి కేటాయించిన ఆ నంబర్ను తెలియజేస్తే వారికి పూర్తిస్థాయిలో అందిన వైద్యం వివరాలు మొత్తం అందులో వివరించబడతాయి. కానీ ఇక్కడ భిన్నంగా వ్యవహారం నడుస్తోంది. రోజు వచ్చే రోగులకు ప్రతిరోజు ఓపి తీసుకోవాలని నిబంధన పెడుతున్నారు. వారికి రోజురోజు తిప్పలు తప్పడం లేదు. కేవలం ఓపి కేంద్రంలో మాత్రమే ఈ హాస్పిటల్స్ పేరుతో తీవ్ర జాప్యాన్ని చేసి వారికి ఓపి అందించే క్రమంలో తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తున్నారు. అక్కడ అనేక ఇబ్బందుల నేపథ్యంలో వారు తప్పని పరిస్థితుల్లో వాటిని తీసుకుంటున్నారు. గతంలో వారికి అందిన వైద్యం ఇతర అంశాలకు సంబంధించి వివరాలు నమోదు కావడం లేదు. కేవలం పైకి మాత్రమే ఈ హాస్పిటల్స్ పేరుతో నిధులను ఇక్కడ ఉన్న కొంతమంది అధికారులు స్వాహా చేస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి.

ఆసుపత్రిలో ప్రతి ఓపి కి సంబంధించి కేంద్ర ప్రభుత్వం రూ. 20 అందిస్తుంది. రోజువారీగా రెండు వేల వరకు ఓపి సేవలు



అందుతున్నాయి. వీటికి సంబంధించి పెద్ద ఎత్తున ఆసుపత్రికి నిధులు సమకూర్చిన వాటిని తప్పుదోవ పట్టించేందుకు ఆయా నిధులను స్వాహా చేసేందుకు ఇక్కడి అధికారులు ప్రణాళికలను సిద్ధం చేసుకుని వాటి ఆధారంగా వారు నిధులను దర్జాగా స్వాహా చేస్తున్నారు. వీటికి సంబంధించి కనీస వసతులను కూడా ఏర్పాటు చేయకుండా నిధులను మింగుతున్నడంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉన్న అధికారులు వాటిపై దృష్టి పెట్టిన ప్రస్తుతం ఉన్న అధికారులు మాత్రం రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# నిత్య చైతన్యశీలి గుత్తా హరి

## గుత్తా హరి బర్త్ డే సందర్భంగా సేవా కార్యక్రమాలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :**

నల్లాని రాజేశ్వరి ఫౌండేషన్ సిఇఓ గుత్తా హరి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రముఖ విద్యావేత్త, ఫౌండేషన్ ముఖ్య సలహాదారు గొర్తి వెంకటస్వామి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రి వద్ద పండ్లు పంపిణీ చేశారు. పలు కాలనీల్లో పచ్చదనం - పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శివకుమార్, హెడ్మాష్టర్ గొర్తి వెంకటస్వామి, హైకోర్టు న్యాయవాది సాకే నరేష్, ప్రముఖ కవురు డా. జూటూరి షరీఫ్, షేక్ రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గుత్తా హరి సేవలను ప్రశంసించారు. నల్లని రాజేశ్వరి ఫౌండేషన్ సిఇఓగా, ప్రపంచ తెలుగు సాహిత్య, సాంస్కృతిక అకాడమీ జాతీయ అధ్యక్షులుగా, శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షులు, ఎపి రాష్ట్ర అధ్యక్షులుగా, సాహిత్య భారతి అధ్యక్షుడిగా ప్రముఖ కవి, రచయిత, సామాజిక కార్యకర్త గుత్తా హరిసర్వోత్తమ నాయుడు విశేష సేవలందిస్తున్నారని వివరించారు. అంకితభావంతో నిరంతర కృషి కొనసాగిస్తున్న గుత్తా హరిసర్వోత్తమ నాయుడు అంచెలంచెలుగా ఎదుగుతున్నారని చెప్పారు. జిల్లా రచయితల సంఘం (జిరసం) అధ్యక్షుడుగా, ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా, జిల్లా కార్యదర్శిగా వివిధ బాధ్యతల్లో సుదీర్ఘకాలం కొనసాగారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ (ఎపిజిపి) రాష్ట్ర సభ్యులుగా తనదైన శైలిలో సేవలందించారన్నారు. శ్రీశ్రీ కళావేదిక నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ప్రపంచ రికార్డు సభల్లో తనవంతు భాగస్వామ్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ సి.ఈ.ఓ.గా, వనిత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులుగా, అనంత సాహితీ ప్రస్థానం ట్రస్ట్ ప్రధాన



కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా బహుముఖ సేవలందిస్తున్నారని వివరించారు. అధికార భాషా సంఘం జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సభ్యులుగా, ఉదయ్ విద్యాసంస్థల సిఈఓగా, ఏపి చిన్న - మధ్య తరహా పత్రికల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ గా పనిచేశారన్నారు. సాహిత్య భారతి అధ్యక్షులుగా, మహాత్మా గాంధీ సేవా ట్రస్ట్ ప్రధానకార్యదర్శిగా కొనసాగుతున్నారన్నారు. గుత్తా హరి రాస్తున్న కవితలు, వ్యాసాలు పలు పత్రికలు, ప్రత్యేక సంచికల్లో ప్రచురితమవుతున్నాయన్నారు. ఆయన రచనలు, సేవలకు గుర్తింపుగా ఇప్పటికే పలు అవార్డులు, సత్కారాలు లభించాయన్నారు. 2012 జనవరిలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ సామాజిక కార్యకర్త అవార్డును అప్పటి కలెక్టర్ వి. దుర్గాదాస్ చేతులమీదుగా అందుకున్నారని చెప్పారు. శ్రీశ్రీ కళావేదిక సభల్లో పలు పురస్కారాలు, సత్కారాలు పొందారని, పలు సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థలు అనేకసార్లు ఘనంగా సత్కరించాయని వివరించారు. శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పి. రమేష్ నారాయణ, ప్రముఖ విద్యావేత్తలు నల్లాని రాజేశ్వరి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షల సందేశం పంపించారు.

# గాండ్లపెంట గంగా భవాని అమ్మవారి ఉత్సవాలు ప్రారంభం

## మూడు రోజులపాటు ఉత్సవాలు



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో వెలసిన గాండ్లపెంట గంగా భవాని అమ్మ వారి 16వ వార్షికోత్సవ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం 101 బిందెల నీటితో అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వ ర్యంలో మూడు రోజుల పాటు అమ్మవారి ఉత్సవాల ఘనంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలి పారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారి పంచలోహ ఉత్సవ విగ్రహం ఊరే గింపు రంగురంగుల విద్యుత్ దీపాల అలంకారం, బాణా సంచా వెలుగుల తో , మంగళ వాయిద్యాల మధ్య ఒంగోలు వారి ఆధ్వర్యంలో చెక్క భజనల మధ్య నూనె దీపాలతో ఊరేగింపు కార్యక్రమం ఉంటుం ది. అదేవిధంగా ఆర్కేష్ట్ర నిర్వహిస్తు న్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమా న్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆదివారం తెల్లవారుజామున జ్యోతులు,బాణాలు కార్యక్రమం ఉంటుం దని, తదనంతరం సాయంత్రం ఉట్ల తిరుణాల కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల ప్రజలు భక్తా దులు పెద్ద ఎత్తున ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు తెలిపారు.

# స్త్రీ హింస నిర్మూలన అందరి బాధ్యత.

## మహిళలను గౌరవించడం మన సాంప్రదాయం : సిఐ యతీంద్ర



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** సమాజంలో సగమై తల్లిగా చెల్లిగా కుటుంబ సంరక్ష కులుగా సేవలం దించే స్త్రీల పట్ల వివక్షత మని, వారిని గౌరవిం చాలని.. మహిళలను గౌరవించే సాంప్ర దా యం మనదని, స్త్రీ హింస హింస నిర్మూ లన ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా చేపట్టాలని శుక్రవారం స్థానిక ఆడిటింగ్ కార్యా లయంలో నిర్వహిం చిన అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవంలో ముది గుబ్బ పట్టణ సీఐ యతేంద్ర పేర్కొన్నారు. సి ఐ మాట్లాడుతూ మహిళల పట్ల వివక్షత వీడి పురుషుల తో పాటు అన్ని రంగాలలో వారికి ప్రాధాన్యత కల్పించాలని, ప్రతి చిన్నారి ఉన్నత చదువులు చదివేలా చాహించాల న్నారు. ఒక మహిళ విద్యా వంతురాలైన, ఉద్యో గస్తురాలైన ఒక కుటుం బానికి అండగా నిలు స్తారన్నారు. మహిళలు అర్ధరాత్రి వేళ నిర్భ యంగా సంచరించిన నాడే దేశానికి అసలైన స్వాతంత్రం అన్న బాపూజీ మాటలు నెర వేర్చేలా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. చిన్నారులు మహిళల సంరక్షణ కోసం ప్రభు త్వం పలు చట్టాలు చేపట్టడం జరిగిం దన్నారు. వరకట్న వేధింపులు, గృహ హింస, బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా వంటి సామాజిక రుగ్మతల నుండి వారికి రక్షణ కల్పించడానికి కఠిన చట్టాలు అమలు చేయడం జరుగు తోందన్నారు. మ హిళల పట్ల అమా నుషంగా ప్రవర్తించిన, అగౌరవ పరచిన, బాల్యవివాహాలకు, గృహింసకు, వరకట్న వేధింపులకు పాల్పడిన సమాచారం తెలిసిన ప్రజలు పోలీసులకు తెలియ జేయాలన్నారు. మన పుట్టుక నుండి చావురుకు తోడుగా నిలిచే మహిళలను గౌరవిం చడాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటి ఎల్ కృష్ణ, వివిధ గ్రామాల ఆర్‌డిటి సంఘాలు అధ్యక్షులు సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని వడియం పేట సమీపంలో జాతీయ రహదారిపై ఆటో దున్నపోతును ఢీకొన్న సంఘటనలో ఆటో అదుపుతప్పి బోల్తాపడడంతో ఒకరు మృతి చెందక మరొకరికి గాయాలయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. సింగనమల నియోజకవర్గం లోని గార్లదిన్నె క చెందిన వేణు ఆచారి, నారాయణస్వామి ఆచారి లు ఇనుప వస్తువులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఆటోలో జిల్లా కేంద్రం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లి ఇనుప సామాన్లు అమ్ముకునేందుకు గార్లదిన్నె నుంచి ఆటోలో బయలుదేరారు. వడియం పేట సమీపంలో జాతీయ రహదారిపై దున్నపోతుల మంద అడ్డు రావడంతో ఒక్కసారిగా ఆటో దున్నపోతు ను ఢీకొనడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వేణు ఆచారి తీవ్ర గాయాలవ్వడంతో అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నారాయణస్వామి ఆచారి కి స్వల్ప గాయాల అవడంతో అతనికి మెరుగైన వైద్య చికిత్సలను అందిస్తున్నారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మాతృ, శిశు మరణాలు అరికట్టాలి

## డాక్టర్ ఈ బి దేవి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి దేవి అధ్యక్షతన గత మాసంలో జిల్లాలో జరిగిన మాతృమరణాలు మరియు శిశు మరణాల కు గల కారణాలు పైన సంబంధిత ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ మాతృమరణాలు శిశుమరణాలు నివారించాలని, ముక్యంగ. శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు. మరణానికి గల కారణాలు తెలుసుకొని. మరో సారి అలాంటికారణం తో మరణం జరగకుండా డాక్టర్స్ , సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు . ఐ సి డి యస్. ప్రాజెక్టు వారు. గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి. రక్త హీనతతో. బాధ పడకుండా చూడాలని ఆదేసించారు ,అలాగే మాతృ మరణం జరిగి నపుడు. జిల్లా నోడల్ టీం కూడా చేత్రస్థాయికి వెళ్లి విచారించా లన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు ,ఏ తల్లి ప్రసవ అనంతరం అధిక రక్తస్రావంతో మరణించ కూడదని , ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల తగిన జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. రక్త హీనత వున్నా,గుండె సంబంధిత సమస్యలు వున్నా,తక్కువ ఎత్తు,తల్లి గర్భం లో ఉమ్మనీరు తక్కవ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన, హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు. ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్.వైద్య సిబ్బందికి. గర్భిణీ స్త్రీలకు ,, తల్లి మరియు బిడ్డ కు సంబందించిన ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఐ సి డి యస్ ప్రాజెక్ట్ డైరెక్ట. డా.శ్రీదేవి,ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డాక్టర్స్. ఇందిరా ప్రియదర్శిని, డా అరుణ లత, డా.శంకర్ నారాయణ. యంపిహెచ్ ఈఓలక్ష్మన్న, ఎంపిహెచ్‌యస్ హేమలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీల గెలుపు పై ఎవరి ధీమా వారిది



# పల్లెల్లో బెట్టింగులు జోరు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :**

ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో గెలుపు పై పల్లెల్లో బెట్టింగులు జోరు మొదలైంది. అదేవిధంగా ఏ పార్టీ నాయకులు ఆ పార్టీ గెలుపు పై ధీమాను వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా 33,582 మంది ఓటు హక్కును వినియోగించు కోవాల్సి ఉంది. అయితే 29వేల 230 మంది తమ ఓటు హక్కును ఆయా పోలింగ్ కేంద్రాలలో వినియోగించుకున్నారు. 2024 ఎన్నికలలో ఎన్నడు లేని విధంగా పట్టణాలకు జీవనో పాధి కోసం వలస వెళ్లిన వారు గ్రామాల కు చేరుకొని తమ ఓటు హక్కును విని యోగించుకున్నారు. దీంతో మండలంలో 87.04 శాతం ఓటింగ్ నమోదు కావడం జరిగింది. మండలంలో పురుష ఓటర్లు16 682 మంది కాగా 14,678 మంది ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. 16,894 మంది మహిళలు ఉండగా 14552 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటర్లు ఏ పార్టీకి ప్రత్యేకంగా ఓట్లు వేసి ఉంటే పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుంది అన్న ధీమాలు నాయ కులను వ్యక్తం చేస్తుం డడం గమనార్హం. వైఎస్ఆర్సిపి నాయ కులు అయితే తమ అధినాయకుడు ప్రజ లకు ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వ హించి ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అంది ఉంటే ఓటు వేసి గెలిపించాలన్న పిలుపు మేరకు ప్రజల్లో చైతన్యం వచ్చిందని ఆ పార్టీ నాయకులు 10000 నుంచి 15000 దాకా మెజార్టీ వస్తుందని ధీమా తో బెట్టింగులు కాస్తు న్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అయితే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు చేకూరుతుందని అందులో ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ పంపిణీ, ఆడబిడ్డకు 1500, రైతులకు రైతు భరోసా క్రింద ప్రతి ఏడాది 20 వేలు అన్న పథకాలు ప్రజల్లో ఆకర్షితుల అయ్యాయని, వీటిని దృష్టిలో ఉంచుకొని తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ప్రజల అత్యధికంగా ఓట్లు వేశారని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇరు పార్టీల నాయకులు బెట్టిం గులు జోరుగా పల్లెలు పట్టణాలలో జోరందు కున్నాయి. ఇప్పటికే ఈవీయం లలో నిక్షిప్తం అయినా పోలింగ్.. జూన్ 4న ఎవరు గెలుస్తారన్నది ఏ హోటల్ లో చూసిన జనం పిచ్చాపాటిగా ఆ పార్టీకి అంత మెజార్టీ వస్తుందని, ఈ పార్టీకి ఎంత మెజార్టీ వస్తుం దని చర్చించుకోవడం మండల కేంద్రంలో నిత్యం పరిపాటిగా జనం గుసగుసలా డుతున్నారు. ఏ పార్టీ గెలుస్తుందో ఆ పార్టీ నాయకులు బెట్టింగ్ వేసిన వారు ఓడిన వారు గెలిచిన వారికి ఎంత మొత్తంలో పందెం వేసి ఉంటే డబల్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. లక్ష పందెం వేస్తే గెలిచిన వారికి రెండు లక్షలు దీంతో బెట్టింగ్ రాయుళ్లు జోరు మండ లంలో కొనసాగుతోంది. జూన్ నాలుగో తేదీన ఈవీఎం లో ఉన్న ఓటర్ల నాడి బయ టపడి సంబరాలు సిద్ధమవుతారు.

# నేడు శ్రీ వాసవిమాత జయంతి



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరీ ఆలయంలో శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా ఉదయం నుండి ప్రతేక అలం కరణ,అభిషేకాలు,గణపతి పూజ,కలశాలు పూజ, నవ గ్రహాలు పూజ, కుంకుమ అర్చనలు, చండీ హెూమం తో పాటు వివిధ రకాల ప్రతేక పూజలు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అమ్మ వారి ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నమని, ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని, ఆర్య వైశ్యల మండల సంఘం, యువజన మహిళా సంఘం సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

# పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి

**- మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రజలందరూ కూడా పట్టణ పరిశుభ్రతకు సహకరిస్తే పట్టణములోని ప్రజలందరూ కూడా ఆరోగ్యవంతులుగా ఉంటారని మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం వల్ల, అనారోగ్యం వస్తుందని, కాలవల్లో నీరు వెళ్లడానికి అవకాశం లేకుండా వేరే పదార్థాలు వస్తువులు వేయడం వల్ల నీరు సరఫరా కాకుండా రోడ్ల మీదికి మురికి నీరు వస్తోందని తెలిపారు. అదేవిధంగా పట్టణములోని 40 వార్డులకు షెడ్యూల్ తేదీల ప్రకారం ఆటోలలో తడి, పొడి చెత్త వేయాలని తెలిపారు. ఇక వాణిజ్య సదుపాయములలో వ్యాపారం చేసే వ్యాపారస్తులందరూ కూడా తప్పనిసరిగా మున్సిపల్ టాక్టరు లేదా ఆటోలోనే వేయాలని తెలిపారు. తోపుడుబండ్ల వారు తమ దగ్గర ఉన్న చెత్తను కేటాయించిన వద్ద మాత్రమే వేయాలని తెలిపారు. ఎక్కడబడితే అక్కడ చెత్త వేస్తే కఠిన చర్యలతో పాటు జరిమానా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం ఎండాకాలం ఉన్నందున మున్సిపాలిటీ ద్వారా వచ్చు తాగునీరు, ఉప్పునీరును పొదుపుగా వాడుకోవాలని, నీటిని వృధా చేస్తే ఇతర వార్డులకు నీటి కొరత వచ్చే అవకాశం ఉందని తెలిపారు. సంబంధిత సచివాలయ సిబ్బందికి నీటి విషయములో చెత్త విషయములో పలు హెచ్చరిక సూచనలు కూడా ఇవ్వడం జరిగిందని, సచివాలయ సిబ్బంది ద్వారా ఫిర్యాదు అందితే తప్పక చర్యలు ఉంటాయని తెలిపారు. మునిసిపాలిటీకి చెల్లించాల్సిన పనులను సకాలంలో చెల్లిస్తే పట్టణము అభివృద్ధి దిశలో నడుస్తుందని తెలిపారు. వార్డు సమస్యలు ఏమైనా ఉన్నాయెడల తనకు నేరుగా తెలుపు కొంటె సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

## సర్వ భూపాల, సింహ

# వాహనాలలో దర్శనమిచ్చిన చెన్నకేశవ స్వామి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలు ఈనెల 15వ తేదీ నుండి 25వ తేదీ వరకు(11 రోజులు) ఆలయ ఈవో వెంకటేశులు, ఉభయ దాతలు, అర్చకులు, రథోత్సవ కమిటీ ద్వారా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల వేడుకల్లో మూడవ రోజు శుక్రవారం ఉదయం అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్ ,చక్రధర్ వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారికి తొలిత పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ఉదయం సర్వభూపాల వాహనం, సాయంత్రం సింహవాహనంలో ఆశీనులైన స్వామి వారిని రథోత్సవ కమిటీ, ఉభయ దాతలు, భక్తాదులు రతాన్ని లాగి ప్రారంభించారు. పట్టణంలోని భక్తాదులకు ఆయా వాహనాల ద్వారా దర్శనమిచ్చారు. ఉభయ దాతలుగా రంగన్న అచ్చప్ప అండ్ సన్స్, జూజారు సత్యప్రభ, జూజారు సురేష్, రాధా, నీలూరి శ్రీనివాసులు, కుంబర్తి శ్రీధర్, మనీషా, కుమారుడు జనదీప్, పుట్లూరు కుల్లాయప్ప అండ్ సన్స్, అడ్డగిరి గోపాల్, అడ్డగిరి విశ్వనాథ్, కీర్తిశేషులు చుక్కలూరు సో లిగాళ్ళ నాగమ్మ ఆంజనేయులు అండ్ సన్స్, కీర్తిశేషులు కమ్మ శేషన్న జ్ఞాపకార్థం వారి కుమారులు వ్యవహరించారు. అనంతరం దాతల పేరిటన ప్రత్యేక పూజలు వనర్చి, తీర్థ ప్రసాదాలతో పాటు దాతలను ఘనంగా రథోత్సవ కమిటీ అధ్యక్షుడు దాశెట్టి సుబ్రహ్మణ్యం అర్చకులు, భక్తాదుల నడుమ సత్కరించారు. అనంతరం రథోత్సవ కమిటీ వారు, అర్చకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే నెలలో ఈ బ్రహ్మోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, భక్తాదులందరికి అన్ని సౌకర్యాలు కూడా కల్పించి వేడుకల్లో వివిధ వాహనాల్లో స్వామివారిని ఊరేగించడం జరిగిందన్నారు. ఈ ఊరేగింపులో అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాళ్ల పుల్లయ్య బృందం వారు ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు అందర్నీ ముగ్ధుల్ని చేశాయి. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలతో పాటు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా

# ఇండియన్ ఓబయ్య జయంతి వేడుకలు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఇండియా ఓబయ్య107 జయంతి కార్యక్రమం మండల కేంద్రమేన కుందుర్పి లో వైసీపీ మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి స్వగృహంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఓబయ్య చిత్రపటానికి పూలమాలలు వేసిన నివాళ్ళు అర్పించారు. అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ఆయన పోరాటం అమోగమైనది, స్వాతంత్రం పోరాటంలో బ్రిటిష్ దొరలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని ఆయను విశాఖపట్నం, బళ్లారి జైల్లో ఆరునెలలు కారాగారా శిక్ష అనుభవించారు. 1942 ఆగష్టు9న క్విట్ ఇండియా ఉద్యమంలో జాతిపిత మహాత్మ గాంధీ ప్రత్యేక కార్యదర్శి మహాదేవ్ దేశయ్ ని చంపడం, ఆయన సంస్మరణ సభ ఆగష్టు9న జరుపుతున్న సమయంలో బ్రిటిష్ వారు ఒబియ్యను చుట్టూముట్టి అరెస్ట్ చేశారని, తన రాజకీయ గురువుగా పేరుపొందిన పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు, నీలంసంజీవరెడ్డి, పివి నరసింహారావు, ప్రకాశం పంతులు, వైస్ రాజశేఖర్ రెడ్డి, కొనిజెటి రోశయ్యలకు అత్యంత ప్రీతీపాత్రుడు ఇండియన్ ఓబయ్య అంటూ ఆయన సేవలు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, కుందుర్పి సర్పంచ్ మారుతీశ్వరి రామ్మూర్తి, ముస్లిం మైనారిటీనేత అవుతావుల, మాజీ జడ్పీటీసీ రాజగోపాల్, సీనియర్ నాయకులు పెద్దఓబులేష్, శ్రీరాములు, రామ్మూర్తి, లోకేష్, ఈరన్న యాదవ్ బూత్ కన్వీనర్ నరేష్ పాల్గొన్నారు.



# బీపీ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వియా సాల్మాన్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** హైపర్ టెన్షన్ (బిపి) పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డిఎంఎల్ సాల్మాన్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం డివిజన్లోని మెడికల్ ఆఫీసర్లు, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి ల ఆధ్వర్యంలో హైపర్ టెన్షన్ డే సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. సెల్వియా సాల్మన్, డాక్టర్ మాధవి మాట్లాడుతూ బీపీ పట్ల ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకుంటూ ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య చికిత్సలను, సలహాలను పొందాలని తెలిపారు. ర్యాలీ అనంతరం ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎం లకు, ఎంఎల్ హెచ్పి లకు బీపీ ల గురించి వివరించారు. 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ 6 నెలలకు ఒకసారి బిపి చెక్ చేయించుకోవాలని, అదేవిధంగా ఆహార నియమాలు, వాకింగ్, ఇతర వ్యాయామాలు తప్పనిసరిగా చేస్తూ జీవన విధానాన్ని మార్చుకోవాలని తెలిపారు. దీని ద్వారా బీపీని నియంత్రించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరి, శ్రీనివాస్, యు పి ఎస్ సి డాక్టర్లు– శైలజ, సురేఖ, కిరణ్, శ్రావణి, శ్వేత, దర్శనమల వైద్యాధికారి పుష్పలత, హెల్త్ సూపర్వైజర్లు రాజశేఖరరెడ్డి, జైతున్ బి, ఎం ఎల్ హెచ్ పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంతాన సాఫల్యంలో అవగాహన ముఖ్యం

**- డాక్టర్ పద్మ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సంతాన సాఫల్యంలో అవగాహన ఎంతో ముఖ్యము అని దేవీ నర్సింగ్ హోమ్ నిర్వాహకురాలు డాక్టర్ పద్మా తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఎర్రగుంట లోని పార్థసారది నగర్ లో గల దేవీ నర్సింగ్ హోమ్ లో ఉచిత సంతాన సాఫల్య అవగాహన శిబిరమును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిష్ణాతులైన డాక్టర్ లావణ్య, డాక్టర్ పద్మావతి లతే వైద్య చికిత్సలను నిర్వహించి, పిల్లలు పుట్టకపోవడం అనేది చికిత్స చేయ తగిన మరొక వైద్య స్థితి అని వారు తెలిపారు. అనేకసార్లు గర్భ స్రావాలు జరగడం, రిపోర్టులు మామూలుగా ఉన్నప్పటికీ గర్భం దాల్చలేకపోవడం, పి సి ఓ ఎస్ సమస్యలు, ఫాలోపియన్ ట్యూబ్ పోవడం,తదితర కారణాలు ఉన్నవారికి ఉచితంగా స్కానింగ్ పరీక్షలు కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ అవగాహన శిబిరంలో 80 మంది పాల్గొనడం జరిగిందని, వారందరికీ సంతాన సాఫల్యం లో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది వెంకటేశ్వర్లు, నరేష్, వాసుదేవా, మహేశ్వరి, దిల్షాద్, రేవతి పాల్గొన్నారు.

# సేవా గుణం వల్ల మంచి జీవితం లభిస్తుంది

**- శ్రీ సత్య సాయి సేవా సమితి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సేవా గుణము వల్ల మంచి జీవితం ప్రతి ఒక్కరికి లభిస్తుందని శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 360 మంది రోగులకు సహాయకులకు, అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు భోజనపు ప్యాకెట్లతోపాటు స్వీట్లు, వాటర్ ప్యాకెట్స్ ను సేవా దా త రామకృష్ణ,ఆసుపత్రి వైద్యులు, సిస్టర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమానికి దాతగా చిరంజీవి హర్షల్ రావు పుట్టినరోజు సందర్భంగా తాతయ్య బూశెట్టి రామకృష్ణ వ్యవహరించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్లు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం వల్ల, మాకు ఎంతో సంతృప్తితో పాటు సంతోషాన్ని కూడా కలుగుతోందని తెలిపారు. అంతేకాకుండా దాతల సహాయ సహకారం లేనిదే ఏ కార్యక్రమము కూడా విజయవంతం కాదని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ పద్మ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సమితి వారు మా ఆసుపత్రిలో రోగులకు, సహాయకు చేస్తున్న సేవలు అనన్యమైనవని, రోగులకు వరంగా మారిందని తెలుపుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.



## ఇంటర్ మొదటి సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానం

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** పదవ తరగతి పాసైన విద్యార్థిని ,విద్యార్థు లకు ఇంటర్ మొదటి సంవత్సరం చేరుటకు జడ్పీ హైస్కూల్ ఆహ్వానిస్తున్నట్లు హెచ్ ఎం శిరీష తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూ చాలా సంవత్స రాలు గా పదవ తరగతి వరకు మాత్రమే ఎన్ పీ కుంట జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ నందు చదువుటకు విద్యార్థిని, విద్యా ర్థులకు అవకాశం ఉండేది. 2024 25 -సంవత్సరానికి గాను ఎన్పీ కుంట హై స్కూల్ నందు ఎంపీసీ 40 సీట్లు, బైపిసి 40 సీట్లు ఇంగ్లీష్ మాద్యమంలో బోధించబడునని ఆసక్తి ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమేష్, ఎంఆర్పి సిబ్బంది శంకర, విద్యార్థులు పాల్గొన్నారు.

### సత్యసాయి జిల్లా ఏపీటీఎఫ్ 1938





## నూతన కమిటీ ఎన్నిక

**కదిరి, మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా ఏపీటీఎఫ్ 1938 జిల్లా కౌన్సిల్ ఎన్నికలలో భాగంగా శు క్రవారం పట్టణంలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి వి ప్రసాద్ పరిశీలకులు వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి విశ్వనాథ రెడ్డిలు హాజరై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా నాగిరెడ్డి, జిల్లా అధ్యక్షులుగా బడా హరి ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కాలువ సురేంద్ర, అసోసియేట్ అధ్యక్షుడిగా కే నర్సిరెడ్డి. అది నాకు ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులుగా బావ ఫక్రుద్దీన్, పి. మహే శ్వర్ రెడ్డి, పకీరప్ప, గోపాల్ రెడ్డి ఎంపిక చేశారు. అలాగే జిల్లా కార్యదర్శిగా జి. శ్రీనివాసులు, కే. శ్రీనివాసులు, బి వెంకటరామిరెడ్డి, నారాయణస్వామి, భాస్కర రెడ్డి, రమేష్, ప్రతాప్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగిందని నూతన అధ్యక్షుడు తెలిపారు. అధ్యక్షుడు మాట్లాడుతూ బడా హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా లోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారా నికి ఏపీటీఎఫ్ 1938 కమిటీ పనిచేస్తుందని తెలియజేశారు.

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట పరామర్శ



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బిసికాలనీలో నివాసం ఉంటున్న టిడిపి నాయకులు రామక్రిష్ణ సతీమణి శ్యామలమ్మ (53)అనారోగ్యంతో బాధ పడుతూ ఆత్మ హత్యకు ప్రయత్నించి చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారు. విష యం తెలుసుకున్న కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ మృతు రాలి నివాసం కు విచ్చేసి భౌతిక కాయా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నివాళులు అర్పించిన వారిలో కన్వీనర్ రాజశేఖర్, సింగల్ విండో మాజీ ప్రెసిడెంట్ ఎద్దుల అంజినప్ప, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ అశ్వర్థ నాయుడు, కిరణ్ నాయుడు, వేణు, జక్కా లక్ష్మి నారాయణ తదిత రులు ఉన్నారు.

## ఎన్నికల ఘర్షణలో భాగంగా 38మందిపై కేసు నమోదు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండలం హుస్సేన్ పురం గ్రామంలో పోలింగ్ స్టేషన్ 251సార్వత్రిక ఎన్నికలు 13వ తేదీన ఎన్నికల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ వైయస్సార్ పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు ఘర్షణ (గొడవలు) పడి, గాయపరచుకొని టిడిపి, వైసిపి నాయకులు చిలమత్తూరు పోలీస్ స్టేషన్‌లో 38 మంది పై ఫిర్యాదు చేశారు. చిలమత్తూరు ఎస్సై గంగాధర్ వివరణ అడగగా ఈ నెల 13వ తేదీన హుస్సేన్ పురంలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో వైసిపి, టిడిపి నాయకులు గొడవలు పడి ఒకరిపై ఒకరు గాయపరచుకున్నారని తెలిపారు. వైసీపీ నాయకులు పురుషోత్తమ రెడ్డి ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసు కింద 19 మందిపై కేసు నమోదు చేశామని, తెలుగుదేశం పార్టీ నాయకుడు బాబు రెడ్డి ఫిర్యాదు మేరకు హత్య యత్నం కేస్ కింద 19 మంది పై కేసు నమోదు చేశామని తెలిపారు. ఇరువురిపై కేసులు పెట్టుకున్న వారిని విచారిస్తున్నామని, త్వరలోనే ముద్దాయిల అరెస్టు, వారి వివరాలు తెలుపుతామని తెలిపారు.

## 24 నుంచి వేరుశనగ విత్తన పంపిణీకి సర్వం సిద్ధం

▸▸ మొదటి పేజీ తరువాయి

కేంద్రాల్లో రైతుల రిజిస్ట్రేషన్ మొదలు పెట్టాలన్నారు. విత్తన పంపిణీని వ్యవసాయ శాఖ అధికారులు గట్టిగా పర్యవేక్షణ చేయాలన్నారు.

జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు విత్తనాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న, సన్నకారు, కౌలు రైతులకు విత్తన పంపిణీలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్రం వద్ద విత్తన పంపిణీపై అవగాహన కల్పించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాసెసింగ్ ప్లాంట్ల నుంచి రైతు భరోసా కేంద్రాలకు విత్తనాలను ముందస్తుగానే తరలించి అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు రాకుండా విత్తనాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. విత్తనాలను అందుబాటులో ఉంచడంపై ఏపీ సీడ్స్ డిఎం వ్యక్తిగతంగా బాధ్యత తీసుకోవాలన్నారు. రూట్ల వారిగా ప్రణాళిక పెట్టుకుని విత్తనాలను ఆర్బికేలకు సరఫరా చేయాలని, విత్తల పంపిణీ కేంద్రాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. విత్తన పంపిణీని కంట్రోల్ రూమ్ నుంచి మానిటర్ చేయాలని ఏపీ సీడ్స్ డిఎం, జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతుల జాబితా షెడ్యూల్ చేసి రైతులకు తెలియజేయాలని, రైతుల నుంచి తీసుకున్న డబ్బుని ఏరోజుకారోజు బ్యాంకులలో డిపాజిట్ చేయాలన్నారు. అడిగినవారికి అడిగిన విత్తనాన్నే పంపించాలన్నారు. సంబంధిత ఏడిఏలు వ్యవసాయ అధికారులు, రైతు భరోసా కేంద్రాలలో సమావేశాలు పెట్టి ఏ రకమైన విత్తనం కావాలో తెలుసుకోవాలని, ఈనెల 19వ తేదీలోపు ఇందుకు సంబంధించి నివేదిక అందించాలన్నారు. వర్షాలు వస్తున్న నేపథ్యంలో రైతు భరోసా కేంద్రాలలో విత్తనాన్ని జాగ్రత్తగా నిల్వ చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాలలో మౌలిక సదుపాయాలపై వెంటనే నివేదిక ఇవ్వాలన్నారు. సిసిఆర్సి కార్డులు మరింత మంది రైతులకు అందించేలా చూడాలని, వారికి బ్యాంకుల నుంచి పంట రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా వేరుశనగ విత్తన పంపిణీకి అన్ని విధాల సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

### జిల్లా స్థాయిలో సీడ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు

జిల్లాలో విత్తన పంపిణీ మానిటరింగ్ కోసం సీడ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు విత్తన పంపిణీలో ఏవైనా



సమస్యలు ఉంటే కలెక్టరేట్లోని సీడ్ మానిటరింగ్ సెల్ నంబర్ లు 08554-232922, 08554-231922 కు ఫోన్ చేసి తెలియజేయవచ్చున్నారు.0 - 0.5 ఎకరాలు ఉన్న రైతుకు 30 కేజీల బ్యాగ్ ఒకటి, 0.5- 1.0 ఎకరాలు ఉన్నా రైతుకి 30 కేజీల బ్యాగులు రెండు, 1.01 ఎకరాల పైనున్న వారికి 30 కేజీల బ్యాగులు 3 పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.కే-6 మరియు టీ సి జి ఎస్ - 1694 రకం విత్తనానికి సంబంధించి 30 కేజీల 1 బ్యాగ్ పూర్తి ధర రూ.2,850 ఉండగా, అందులో సబ్సిడీ 1,140 రూపాయలు పోగా రూ.1,710 చెల్లించాలన్నారు. కే-6 మరియు టి సి జి ఎస్ - 1694 రకం విత్తనానికి సంబంధించి 60 కేజీల 2 బ్యాగ్ ల పూర్తి ధర రూ.5,700 ఉండగా, అందులో సబ్సిడీ 2,280 రూపాయలు పోగా రూ.3,420 చెల్లించాలన్నారు. కే-6 మరియు టి సి జి ఎస్- 1694 రకం విత్తనానికి సంబంధించి 90 కేజీల 3 బ్యాగ్ ల పూర్తి ధర రూ.8,550 ఉండగా, అందులో సబ్సిడీ 3,420 రూపాయలు పోగా రూ.5,130 చెల్లించాలన్నారు.కదిరి లేపాక్షి (కె - 1812) రకం విత్తనానికి సంబంధించి 30 కేజీల 1 బ్యాగ్ పూర్తి ధర రూ.2,610 ఉండగా, అందులో సబ్సిడీ 1,044 రూపాయలు పోగా రూ.1,566 చెల్లించాలన్నారు. కదిరి లేపాక్షి (కె - 1812) రకం విత్తనానికి సంబంధించి 60 కేజీల 2 బ్యాగుల పూర్తి ధర రూ.5,220 ఉండగా, అందులో సబ్సిడీ 2,088 రూపాయలు పోగా రూ.3,132 చెల్లించాలన్నారు. 90 కేజీల 3 బ్యాగుల పూర్తి ధర రూ.7,830 ఉండగా, అందులో సబ్సిడీ 3,132 రూపాయలు పోగా రూ.4,698 చెల్లించాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహులు, ఏపీ సీడ్స్ డిఎం సుబ్బయ్య, వ్యవసాయ అధికారి రాకేష్, ఏడిఏలు, ఏఓలు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌనపల్లి గ్రామంలో అక్క దేవతల ఎలవగంప ఊరేగింపు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో గౌని పల్లి గ్రామం లో రిటైర్డ్ టీచర్ జీవి ఆది నారాయణ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ అక్కదేవతల ఎల వగంప కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గౌను పల్లి గ్రామ ప్రజలు ప్రతి ఇంటి నుంచి అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, పచ్చ సామా గ్రి ప్రత్యేక పూజలు భాగంగా శ్రీ అక్క దేవతల గిరు గుల పూజలు, అక్కదేవతల కొలువైన ఇంటి నుంచి గౌనుపల్లి పురవీధుల్లో ఎలవగంప కార్య క్రమా న్ని ఊరేగింపు ఉరు ములు వాయిద్యాలతో తీసుకొని పోయి, అక్కదేవతల ప్రతి రూపంగా ఏడు మంది చిన్నారులకు ఒళ్ళు నింపే



కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్య లో భక్తాదులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసా దాలు అంద జేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.

## అక్రమంగా పుస్తకాలు యూనిఫాం విక్రయిస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి... ఎస్ఎఫ్ఐ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

అనంతపురం జిల్లా వ్యాప్తంగా 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కార్పొరేట్ ప్రైవేటు విద్యా సంస్థలు అడ్మిషన్స్ చేస్తున్నాయి. దీనికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఖాజా నగర్ లో ఉన్న నారాయణ బాయ్స్ కళాశాల వద్ద ధర్నా చేశారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే నారాయణ విద్యాసంస్థల విద్య మాఫియా ప్రారంభమైంది. ఈ విషయం తెలిసిన జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులు చూసి చూ దన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. దీనికి ప్రత్యక్ష నిదర్శనం అనంతపురం నగరంలో నారాయణ కళాశాలలో అడ్మిషన్స్ నిర్వహిస్తున్నారు. దానితో పాటుగా కళాశాలలో కళాశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలు యూనిఫాం విక్రయిస్తున్నారు. ఎవరైతే అడ్మిషన్లు తీసుకున్న వెంటనే పుస్తకాలు యూనిఫాం తీసుకుంటారో వారికి మాత్రమే కళాశాలలో అడ్మిషన్ అని తల్లిదండ్రులను విద్యార్థులను వేధించి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ విషయంపై ఆర్ ఐ ఓ కి ఫోన్ ద్వారా సమాచారం అందించినప్పటికీ ఆర్ ఐ ఓ నేను సెలవుల్లో ఉన్నాను కాబట్టి ఇప్పుడేమీ చేయలేమని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.




ఉన్నతాధికారుల స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు పాఠ్యపుస్తకాలు యూనిఫాం విక్రయిస్తున్న కళాశాలలను షాపింగ్ కాంప్లెక్సుగా అదే విధంగా బుక్ స్టాల్ గా తయారు చేసిన నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలి అదే విధంగా ఉన్నతాధికారుల స్పందించి కార్పొరేట్ కళాశాలకు కొమ్ముకాస్తున్న ఆర్ఐఓ ని సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దు,గిరి సహాయ కార్యదర్శి సూర్య పట్టణ భీమేష్, చందు ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్బో ఈఎన్నికలు..

# కాస్ట్‌లీ గురూ!!

- జిల్లాలో ఎన్నికల ఖర్చు రూ.400 కోట్లు పై మాటే
- ఓటుకు రూ.1000నుంచి 2వేలు
- ఓటర్లతోపాటు నేతలను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి
- డబ్బు పంపిణీలో అధికార పార్టీదే హవా
- ఖర్చులో వెనుకబడ్డ ఎన్డీఏ కూటమి



**ధర్మవరం మేజర్ న్యూస్..** మాకు ఇచ్చేది వారి చేతి నుంచి కాదు కదా... మా డబ్బే ఇస్తున్నారు... మమ్మల్ని పిండేసి వివిధ రూపాల్లో సంపాదించిన డబ్బునే తిరిగి మాకు పంపిణీ చేస్తున్నారు... తీసుకుంటే తప్పేంటి అనే స్థితికి ఓటర్లు వచ్చేశారు. ఒకప్పుడు ఓట్లకు డబ్బులు తీసుకునేవారు కాదు... గ్రామ సమస్యలను తీరిస్తే చాలు ఆ పార్టీకి అంతా తామై పని చేసేవారు.. రాను రాను రాజకీయ పార్టీల నాయకులు ఓటర్లకు డబ్బులు తీసుకుని ఓట్లేసేలా మార్చేస్తున్నారు. దీంతో ఓటర్లు కూడా డబ్బులు తీసుకుంటే తప్పేంటి అనే భావనకు వచ్చేశారు. దీంతో సత్య సాయి జిల్లాలో ఓటుకు రూ.1000 నుంచి రూ.2000 పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. ఈ లెక్కన జిల్లాలో దాదాపు ఎన్నికల ఖర్చు రూ 400 కోట్లు పైమాటేనని విజ్ఞులు అంచనా వేస్తున్నారు.

గత 70 రోజులుగా ఎక్కడ చూసినా ఎన్నికల హడావుడే. ఏ ఊర్లో చూసిన ఓట్ల గురించే చర్చ. రచ్చబండలు, పొలాలు ,టీ బంకులు, టిఫిన్ సెంటర్లు, కూరగాయల మార్కెట్లో ఇలా ఒకటి ఏమిటి నలుగురు భూమి గూడిన ప్రతి చోటా ఓట్ల గురించి మాట్లాడుకోవడాలే... ఏ పార్టీ ఎంత ఇస్తుంది? ఏమేం కానుకలు ఇస్తుంది? అంటూ ఓటర్లు ఎదురుచూపులే..ఈ నేపథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నికలకు జిల్లాలో రాజకీయ పార్టీలు పెట్టిన ఖర్చు సుమారు రూ.400 కోట్లపై మాటే అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సత్య సాయి జిల్లాలోని పుట్టపర్తి, హిందూపురం ,పెనుగొండ, ధర్మవరం, మడకశిర, కదిరి, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. తెలిపే లక్ష్యంగా బరిలో ఉన్న రాజకీయ పార్టీలు తమ శక్తి మేర ఓట్లు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. చీరలు, వివిధ వస్తువులు కూడా పంపిణీ చేశారు. మద్యం చికెన్ సైతం పలుచోట ఓటర్లకు పంచి పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో సుమారు 50 రోజుల పాటు పల్లెల్లో పండుగ వాతావరణం కనిపించింది. చాలా చోట్ల ప్రచారానికి కూలీలను పిలిపించుకున్న పరిస్థితి లేకపోలేదు. రోజంతా ప్రచారంలో పాల్గొంటే ఒక్కొక్కరికి రూ. 500 టిఫిన్ మధ్యాహ్నం బిర్యానితో పాటు మందు అదనం ఇలా అభ్యర్థులు విపరీతంగా ఖర్చు పెట్టడంతో వారి ఖర్చు తడిసి మోపుడయింది.

### ఏ పార్టీ ఎంత డబ్బు పంపిణీ చేసిందంటే...

పోటీలో ఉండే అభ్యర్థులు ఎంత ప్రచారం చేసిన ప్రచారం కోసం ఎంత హెచ్చించిన చివరికి ఓటర్లకు డబ్బులు పంపిణీ చేయందే ఓట్లు వేసే పరిస్థితి కూడా ఓటర్లు లేరు. దీంతో అభ్యర్థులకు డబ్బు పంపిణీ చేయడమే ప్రధాన ఖర్చుగా చెప్పుకోవచ్చు. వైసిపి తెలుగుదేశం బిజెపిలో ఓటర్లకు డబ్బులు పంచి పెట్టినట్లు పలువురు పేర్కొంటున్నారు. వైసిపి అభ్యర్థులు జిల్లాలో రూ. 2000 ఇవ్వగా టిడిపి రూ.1000 నుంచి రూ. 2000 దాకా పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. నియోజకవర్గాల వారీగా చూస్తే ధర్మవరం, పుట్టపర్తి, కదిరి, పెనుగొండ నియోజకవర్గాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటరుకు రూ.2000 దాకా పంపిణీ చేయగా, తెలుగుదేశం పార్టీ మాత్రం పుట్టపర్తిలో రూ. 2000 పంపిణీ చేయగా ఇతర నియోజకవర్గాల్లో మాత్రం 1000 రూపాయల నుంచి 1500 వరకు పంపిణీ చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం సగటున 70 శాతం ఓటర్లకు డబ్బులు పంపించగా తెలుగుదేశం మాత్రం సగటున 60 శాతం మంది ఓటర్లకు డబ్బులు పంచినట్లు తెలుస్తోంది.

### జిల్లాలో దాదాపు ఎన్నికల ఖర్చు రూ. 400 కోట్లు పైమాటే !!

సత్య సాయి జిల్లాలో పార్టీలు పెట్టిన ఖర్చు చూస్తే ఏడు నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గంలో వైసిపి సగటున రూ. 40 కోట్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గాల్లో సగటున రూ.30 నుంచి 35 కోట్లు రూపాయలు ఖర్చు చేసినట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రధాన పార్టీలైన వైసీపీ టీడీపీ బీజేపీలు కలిపి రూ 400 కోట్లు పైగా ఖర్చు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.

### డబ్బు పంపిణీలో ఎన్ డి ఏ కూటమి వెనుకంజ.?

ఓటర్లకు డబ్బు పంపిణీలో అధికార పార్టీ వైసిపి తన హవాను కొనసాగించింది. వాలంటీర్లు సహకారంతో ఎన్నికలకు మూడు రోజుల ముందుగానే దాదాపు ఇంటికి డబ్బులను చేరవేశారు. ఐదేళ్లుగా ఇసుక మద్యం ఇతర అక్రమ మార్గాల ద్వారా సంపాదించిన సొమ్ముతో అధికార పార్టీ ఖర్చుకు వెనుకాడ కుండా విచ్చలవిడిగా డబ్బులను నీళ్లలా ఖర్చు పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో ఎంతైనా ఖర్చు చేయండి ఓట్లు కావాలనే లక్ష్యంతో అధికార పార్టీ డబ్బులు వెదజలినట్లు తెలుస్తోంది. అయితే ఇదే సమయంలో జిల్లాలో చాలా నియోజకవర్గాలు తెలుగుదేశం పార్టీ డబ్బు పంపిణీ చేసినప్పటికీ అధికార పార్టీతో పోటీ పడలేక వెనుకబడిపోయినట్లు సమాచారం.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, బుక్కపట్నం, పుట్టపర్తి రూరల్,
కొత్త చెరువు

## తల్లిని చంపిన కేసులో

# తనయుడి అరెస్టు

-కళ్యాణదుర్గం రూరల్ సి.ఐ నాగరాజు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** కంబదూరు మండలం వైసీపల్లి గ్రామానికి చెందిన సుంకమ్మను చంపిన ఆమె తనయుడు వెంకటేశులును అరెస్టు చేశామని కళ్యాణదుర్గం రూరల్ సి.ఐ నాగరాజు తెలిపారు. కంబదూరు ఎస్సై ఆంజనేయులతో కలిసి సి.ఐ వెల్లడించిన వివరాలు...

సుంకమ్మ, రామదాసు దంపతులకు కొడుకు వెంకటేశులు ఉన్నాడన్నారు. ఇతను అనంతపురంలో ఉంటాడు. వీరికున్న స్థలం విషయంలో తల్లి, తండ్రి గొడవపడ్డారన్నారు. తల్లి కట్టెతో తండ్రిని కొట్టిందని... ఈ విషయం తెలుసుకున్న వెంకటేష్ అనంతపురం నుండీ వైసిపల్లికి వెళ్లి తండ్రిని ఎందుకు కొట్టావంటూ నిలదీశాడని సి.ఐ చెప్పారు. తల్లి ఎదురు చెప్పడంతో వెంకటేష్ కోపంతో సుంకమ్మ తలను గ్యాస్ బండకు గుద్దడంతో చనిపోయిందని సి.ఐ తెలిపారు. ఆమె భర్త రామదాసు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. నిందితుడైన వెంకటేశులును అరెస్టు చేశామన్నారు.

# సంయమనంతో ఉండండి..

## చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

-అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఆదేశాలతో తాడిపత్రిలో పోలీసుల కవాతు
- భారీగా పోలీసు బలగాల మొహరింపు
-అల్లర్లు, గొడవలకు దిగితే చట్టం గట్టిగా బుద్ధి చెబుతుంది
-కళ్యాణదుర్గం, అనంతపురం రూరల్ డీఎస్పీలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ వి.షిమోషి ఆదేశాలతో శుక్రవారం తాడిపత్రి పట్టణంలో పోలీసులు కవాతు నిర్వహించారు. కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు, అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డిల నేతృత్వంలో ఎపీఎస్పీ పోలీసు బలగాలు కవాతులో పాల్గొన్నాయి. తాడిపత్రి పట్టణంలోని జూనియర్ కళాశాల రోడ్డు వద్ద ప్రారంభమైన ఈ కవాతు అశోక్ పిల్లర్, బండమసీద్, వైఎస్.ఆర్ కూడళి, పుట్లురు రోడ్డు, యల్లనూరు రోడ్డు కూడళ్లు మరియు ఆర్టీసీ బస్టాండు సర్కిల్ వరకు కొనసాగింది. ప్రజలందరూ సంయమనంతో ఉండాలని డీఎస్పీలు విజ్ఞప్తి చేశారు. అల్లర్లు, గొడవల జోలికెళితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం తాడిపత్రి పట్టణంలో ప్రశాంత పరిస్థితులు నెలకొన్నాయని... ఇదే ప్రశాంతతసను కొనసాగించేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ప్రస్తుతం పట్టణంలో 144 సెక్షన్ అమల్లో ఉందని... ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటం చట్ట విరుద్ధమన్నారు. 144 సెక్షన్ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.



## సిజేరియన్

# డెలివరీలు తగ్గించాలి

- డి ఎం అండ్ హెచ్, ఓ.



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధి కారి డాక్టర్ ఈ బి దేవి తన కార్యాలయం నందు జిల్లాలో సిజేరియన్ ద్వారా ఎక్కువగా ప్రసవాలు చేసినటువంటి డాక్టర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్,ఈబీ దేవి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం గర్భిణీ స్త్రీల డెలివరీ సమయంలో సిజేరియన్ ద్వారా డెలివరీలు 30 నుండి 40 శాతం మాత్రమే చేయవలసి ఉంటుందని, అలాగే సిజేరియన్ చేయడానికి గల కారణాలు వైద్య శాఖకు తెలుపవలసి ఉంటుందని ఆదేశించారు, ముఖ్యంగా (హైరిస్క్ లో)సాధారణ ప్రసవానికి పూర్తి ఇబ్బంది ఉన్నటువంటి గర్భిణీ స్త్రీలకు మాత్రమే సిజేరియన్ ద్వారా ప్రసవాలు చేయాలని ఆదేశించారు.కాబట్టి గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు చేసేటువంటి ఆసుపత్రుల డాక్టర్స్ ప్రభుత్వ నిబంధనలు పాటించాలని కోరారు. నిబంధనలు అతిక్రమించిన వారికి నోటీసులు జారీ చేసి ప్రభుత్వ ఆదేశాలు మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆసుపత్రుల సంబంధిత గైనకాలజి డాక్టర్స్, మరియు వైద్య శాఖ ,స్టాటిస్టిక్స్ అధికారి మహమ్మద్ రఫీ,డెమో ఉమాపతి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఉప డెమో త్యాగరాజు, గంగాధర్ పాల్గొన్నారు